ప్రజల మాట ప్రగతి బాట

ఎల్బీ నగర్ నియోజకవర్గం



ఎన్నికల ప్రచారంలో మహిళా నేతలతో బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళహారతులు పడుతున్న ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన వైఎస్ఆర్‌టీపీ ఎల్బీనగర్ నియోజకవర్గ సమన్వయకర్త మామిడి రాంచందర్

# అభివృద్ధిని చూసి ఆదరించండి

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి..
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, నవంబర్ 16 : తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించామన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతతో పార్టీని బలోపేతం చేసి ముందుకకు తీసుకెళ్తానని తెలిపారు.

హయత్‌నగర్, నవంబర్ 16 : ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని హయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, బీఆర్ఎస్ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్ అభ్యర్థించారు. గురువారం హయత్‌నగర్ డివిజన్‌లోని సాయినగర్ ఫేజ్-1, సాయినగర్ ఫేజ్-2, శ్రీనివాస కాలనీ, పద్మావతి కాలనీ, రాఘువేంద్రనగర్ కాలనీ, బీడీఎల్ కాలనీ, హైకోర్టు కాలనీ, సీతారాంపురం కాలనీల్లో వేర్వేరుగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

మన్సూరాబాద్, నవంబర్ 16: వైఎస్ఆర్‌టీపీ ఎల్బీనగర్ నియోజకవర్గం సమన్వయకర్త మామిడి రాంచందర్ తన సహచరులు సుమారు 500 మందితో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎల్బీనగర్, మన్సూరాబాద్‌లోని ప్రలవిగార్డెన్‌లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి వైఎస్ఆర్‌టీపీ ఎల్బీనగర్ నియోజకవర్గం సమన్వయకర్త మామిడి రాంచందర్‌కు గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని మామిడి రాంచందర్ ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సత్కరించారు.

చంపాపేట, నవంబర్16: ఎల్బీనగర్‌లో దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపిస్తాం...బీఆర్ఎస్ జెండా ఎగిరేస్తామని బీఆర్ఎస్ నేత ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సోదరుడు దేవిరెడ్డి రణధీర్‌రెడ్డి అన్నారు. గురువారం బీఆర్ఎస్ నేత కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గెలుపును కాంక్షింస్తూ చంపాపేట డివిజన్‌లోని పోచమ్మగడ్డ నుంచి చేపట్టన ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో అభ్యర్థి సుధీర్‌రెడ్డి సోదరుడు దేవిరెడ్డి రణధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని డివిజన్ పరిధిలోని మారుతినగర్, యాదగిరినగర్, దుర్గభవాని నగర్, సుల్తాన్ వాల్యా, ఎస్‌జీఆర్ కాలనీ, రాజిరెడ్డినగర్‌లలో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేవపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ కారుగుర్తుకు ఓటేసి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.



చింతలకుంటలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

## మధుయాష్కీ చిల్లర రాజకీయాలు మానుకో..

ఎల్బీనగర్, నవంబర్ 16 : మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ దివాళాకోరు, చిల్లర రాజకీయం చేస్తున్నాడని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మధుయాష్కీ గౌడ్ తన ఇంటిని తనిఖీలు చేసేందుకు పోలీసులు వస్తే తమపై ఆరోపణలు చేయడం తగదన్నారు. మధుయాష్కీ చిల్లర రాజకీయాలు బంద్ చేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియ మొదలయ్యాక తనిఖీలు, దాడులు చేయాలన్నా ఎన్నికల కమీషన్ పరిధిలో ఉంటుందని, తాను ఎన్నికల ప్రచారానికి వస్తున్న తరుణంలో తన వాహనాన్ని మూడు పర్యాయాలు చెకింగ్‌లు చేశారని, తాను అందుకు పూర్తిగా పోలీసులకు సహకరించానన్నారు. మాజీ ఎంపీగా ఉన్న మధుయాష్కీ గౌడ్ తన ఇంటికి తనిఖీలు చేసేందుకు వస్తే సహకరించాల్సింది పోయి తనపైన అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించాడు.

**IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE : RANGA REDDY DISTRICT : AT L.B.NAGAR**
**O.S.No. 753 of 2023**

**Between:**

1. MOTAMARRI VENKATA MANGESH KUMAR, S/o. Late. MOTAMARRI SATHYANARAYANA, Aged about 63 years, Occ: Labour, R/o. H.No. 6-11/6, Badangpet, Near Sandeepani High School, K.V. Ranga Reddy, Telangana, Pin-500 058, Aadhar No. 842580374067.
2. MOTAMARRI SUNITHA, D/o. MOTAMARRI VENKATA MANGESH KUMAR, Aged 45 years, Occ: PVT. School Teacher, Aadhar Card No. 982046388760.
3. MOTAMARRI HARI, S/o. MOTAMARRI VENKATA MANGESH KUMAR, Aged 43 Years, Occ: Electrician, Aadhar Card No. 864327410921. They were R/o. H.No. 6-11/6, Badangpet, Near Sandeepani High School, K.V. Ranga Reddy, Telangana.

...Plaintiffs

And

1. The Tahsildar, Balapur Mandal, R.R. District.
2. All concerned. ...Defendants

**NOTICE TO CONCERNED PERSONS**

Whereas the plaintiffs have filed the above suit for declaration of legal heirs of **LATE MOTAMARRI LAXMI, W/o. MOTAMARRI VENKATA MANGESH KUMAR,** in respect of suit schedule of property. If any person or persons have any objection on the above case, please appear before the Hon'ble Court on 04-12-2023 at 10.30 am either in person or pleader, otherwise the suit will be determined in exparte.


**SCHEDULE OF PROPERTY**

All that the piece and parcel of Appurtenant House No. 4-454 on part of Plot No. 18 South part and open land in Survey No. 75, 76 and 77, admeasuring 47 Sq.Yards or equivalent to 39.29 Sq.Mtrs., situated at New Balaji Nagar, Meerpet Village, Saroor Nagar Revenue Mandal, Ranga Reddy District, under Meerpet Grampanchayathi under registration Sub-District L.B.Nagar having purchased the same by way of a Regd. Sale Deed vide Doct. No. 23820/2015, Dated 21-11-2015 and bounded by North: Appurtenant House No.4-454 On part of Plot No. 18 South part, South: Road, East: Appurtenant House No. 4-454 On part of Plot No. 18 South part, West: Plot No. 29.

(Order of the Court)
**MEKALA DURGAIAH,** Advocate
Off: Flat No: 337, L.P.T. Market, L.B. Nagar, R.R. District, Telangana-74,
**Cell: 9948668713.** Counsel for the Plaintiff

## కష్టపడితేనే గుర్తింపు


హయత్‌నగర్, నవంబర్ 16 :సంస్థలో బాధ్యతాయుతంగా కష్టపడుతూ తన పని తాను చేసుకుంటూ పోతే దాని వల్ల వచ్చే ఫలితాలు గుర్తింపునిస్తాయని ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ సుచరిత అన్నారు. ప్రతి నెలా సంస్థ ఆధ్వర్యంలో ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు ప్రదానోత్సవ కార్యక్రమాన్ని హయత్‌నగర్ డిపో-1లో డిపో మేనేజర్ విజయ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజినల్ మేనేజర్ సుచరిత హాజరై మాట్లాడుతూ సంస్థలో ఉత్తమ ఉద్యోగులకు అన్ని కేటగిరి వాళ్లకు వారి వారి రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిస్తే అవార్డులు వాటంతటఅవే వస్తాయని, తనకు ఇచ్చిన టార్గెట్‌ను అందుకోవడంలో ప్రతిఒక్కరూ ముం దు ఉండాలని కోరారు. అనంతరం డిపో మేనేజర్ విజయ్ మాట్లాడుతూ అక్టోబర్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 24 మందికి అవార్డులు అందజేశామన్నారు.



సాయికాలనీలో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి,రవీందర్ గౌడ్




మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్



చంపాపేట డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



సుధీర్‌రెడ్డికి మద్దతు తెల్పిన యాదవ సంఘం అధ్యక్షుడు తోట శ్రీనివాస్ యాదవ్